ప్రజాశక్తి

గురువారం 21 ఆగష్టు 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఐక్య పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

చీరాలలో సిఐటియు జిల్లా ప్రథమ మహాసభ

4వ పేజీ



ట్రాక్టర్ల ర్యాలీలో దామచర్ల జనార్ధన్

టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

3వ పేజీ

అనర్హుల పేరుతో

వికలాంగుల పింఛన్లు నిలిపివేత

జాబితాలో 3,829 మంది..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనర్హులుగా ఉన్నవారు వికలాంగుల పింఛన్లు పొందుతున్నారంటూ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు బాపట్ల జిల్లాలో మొదటగా యద్దనపూడి మండలం, పూనూరులో పైలెట్ ప్రాజెక్టు కింద అధికారుల బృందాలను ఏర్పాటు చేసి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో 22 మంది ఈ గ్రామంలో అనర్హులు పింఛన్లను పొందుతున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 25 మండలాల్లో పూర్తి స్థాయి సర్వే జరిపారు. జిల్లాలో 24,660 మంది వికలాంగులు ఫింఛన్లు పొందుతున్న క్రమంలో ఇంటింటా జరిపిన సర్వేలో జిల్లా వ్యాప్తంగా 3,829 మంది అనర్హులుగా ఉన్నవారు వికలాంగ పింఛన్లు పొందుతున్నట్లు లెక్కలు తేల్చారు. వారందరికీ అధికారులు నోటీసులు ఇచ్చారు. సెప్టెంబరు నుంచి వారి పింఛన్లు నిలిపివేశారు. అయితే తాము వికలాంగులం అయినప్పటికీ తమ పింఛన్లను వెరిఫికేషన్ పేరుతో ఆపివేయడం జరిగిందని, వాటిని మళ్లీ పరిశీలించి వెంటనే పునరుద్దరించాలని పలువురు వికలాంగులు మండల కేంద్రాల్లో అధికారులను కలిసి విన్నవిస్తున్నారు. వీరితో పాటు తాము వికలాంగ పింఛన్లకు అర్హులం అయినప్పటికీ గత ప్రభుత్వంలో తమకు పింఛన్లు మంజూరు చెయ్యలేదంటూ 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తమ అర్హతలను నిరూపించుకునేందుకు వికలాంగులు ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన వికలాంగులను గుర్తించి వారికి న్యాయం జరిగేందు కోసం అన్ని మండల కేంద్రాల్లో వెరిఫికేషన్ సెంటర్లో ఏర్పాటు చేయాలని వికలాంగులు కోరుతున్నారు.

మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

నగర మహాసభలను జయప్రదం చేయండి

సిఐటియు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిఐటియు ఒంగోలు నగర 13వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ బుధవారం నగర సిఐటియు కమిటీ విస్తత సమావేశం జరిగింది. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో సిహెచ్ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న ఎల్‌బీజీ భవన్‌లో జరగనున్న మహాసభలు కార్మిక, కర్షక ఐక్యతకు వేదికవుతాయని అన్నారు. సిఐటియు నగర కార్యదర్శి టి. మహేష్ మాట్లాడుతూ 5న జరిగే మహాసభలకు కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, జి. రమేష్, సహాయ కార్యదర్శి కే. శ్రీనివాసరావు, సిహెచ్. చిరంజీవి, నాయకులు కే. సామ్రాజ్యం, ఎం. బాబు, ఆర్. రాములు, లక్ష్మీనారాయణ, వెంకట్రావు, నరసింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-మేదరమెట్ల

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా పమిడిపాడులోని ప్రగతి హైస్కూల్ విద్యార్థులు బుధవారం నాడు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి ఫార్మసిస్ట్ యూనియన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి.రత్నకుమార్ మాట్లాడుతూ దోమల వల్ల వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీరయ్య, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కందుకూరు సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాను కందుకూరు సబ్‌కలెక్టర్‌గా నియమితులైన డి.హిమవంశీ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం కలెక్టర్‌ను కలిసిన కందుకూరు సబ్ కలెక్టర్ కలెక్టర్ తమీమ్ అన్సారియాకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కందుకూరు సబ్‌కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను కందుకూరు సబ్ కలెక్టర్‌గా నియమితులైన డి.హిమవంశీ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జెసిని కలిసిన కందుకూరు సబ్‌కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేశారు.

జంగిల్ క్లియరెన్స్‌లో నాణ్యత ముఖ్యం: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నీటి కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనుల్లో నాణ్యత ముఖ్యమని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ నీటి కాలువల్లో జరుగుతున్న ఈ పనులలో పురోగతిపై ఆమె సమీక్షించారు. నాగార్జునసాగర్, రామతీర్థం, మోపాడు, కంభం చెరువుల నుంచి నీళ్ల సరఫరా అయ్యే కాలువల్లో చేపట్టిన పనుల పురోగతిని ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో ఇరిగేషన్ ఈఈలు, భూగర్భ నీటివనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

రూ.1.7 కోట్ల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.75 కోట్ల చెక్కులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం 58 మంది లబ్ధిదారులకు ఈ మొత్తాలను చెక్కుల రూపంలో అందజేసి బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో పలువురు కార్పొరేటర్లు, టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో లైసెన్స్ ద్వారా ఇసుక విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన వారు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే విక్రయించాలి. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని

మనువాదులు రాజ్యమేలుతున్నారు

ఒంగోలు కళా ఉత్సవాల్లో ప్రముఖ కవి జయరాజ్

మాట్లాడుతున్న జయరాజ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజాస్వామ్య దేశంలో మనువాదులు రాజ్యం ఏలుతున్నారు, చౌకీవాలా కాదు, చోర్ వాలా దేశాన్ని ఏలుతున్నారు అంటూ ప్రధానమంత్రి మోదీ పాలనపై రచయిత, కవి, గాయకుడు జయరాజ్ విరుచుకుపడ్డారు. బుధవారం సాయంత్రం ఒంగోలు సివియన్ రీడింగ్ రూమ్‌లో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర 18వ మహాసభల సందర్భంగా ప్రారంభమైన కళా ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో జయరాజ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింటిలో ధనిక–పేద వర్గాల మధ్య పోరాటమే ప్రధానమైతే, భారతదేశంలో కులం–మతం వంటి అడ్డుగోడలు కమ్యూనిస్టుల పోరాటాన్ని మరింత క్లిష్టం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పది ఏళ్ల పాలనలో గోమూత్రం తాగటం, ఆవుపేడ అమ్మకం, సహజ సంపదల దోపిడీ తప్ప ప్రజలకు చేసిన ప్రయోజనం ఏమీ లేదని ధ్వజమెత్తారు. ప్రజల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడుతూ, ప్రశ్నించే ధైర్యాన్ని కలిగించే శక్తి కమ్యూనిస్టులకు తప్ప మరెవ్వరికీ లేదన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్ కుమార్, నల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. కళాకారులు సమాజ నిర్మాతలుగా పేర్కొన్నారు, సమాజ హితం కోరేవారిలో కళాకారులు ముందుంటారని ప్రజల గొంతుకలని వారు కీర్తించారు. ఏపీ ప్రజానాట్యమండలి పేదల సమస్యలను పాట–నాటకాల రూపంలో చైతన్య పరచడం ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జముకుల వాయిద్యాలు, చిన్నారుల నృత్యాలు, మారిపోతుందో ఈ కాలం మారిపోతుంది, మన రాజ్యాంగం ఏమైపోతుందో వంటి సందేశాత్మక గేయాలు ప్రేక్షకులను అలరించాయి. కళాకారులు, ప్రజలు మూడు రోజుల మహాసభలను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పలువురు కళాకారులు, గాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.8/2021 ఇన్ ఒ.యస్.నెం.346/2018
వేమూరి రవీంద్రబాబు ... డి.హెచ్.ఆర్.
V.s.,
గుర్రం నారాయణస్వామి ... జె.డి.ఆర్

వేలం ప్రకటన

పైన తెలిపిన డి.హెచ్.ఆర్. అయిన **వేమూరి రవీంద్రబాబు** పై నెంబరు దావా డిక్రీ ప్రకారం వారికి రావలసిన డిక్రీ ధనము మరియు ఇతర పరిహారములు రాబట్టుకొను నిమిత్తం పైన తెలిపిన జె.డి.ఆర్ అయిన **గుర్రం నారాయణస్వామి**గారి ఆస్తులైన ఈ దిగున చూపబడిన షెడ్యూలు ఆస్తులను గౌరవనీయులైన పై కోర్టువారి ద్వారా వేలం జరిపించుటకు పైనెంబరు ఇ.పి, దాఖలు చేయగా **తేది:08-09-2025** న సదరు ఇ.పి. షెడ్యూల్ దాఖలా ఆస్తులను వేల వేయుటకు వాయిదా అయివున్నది. కావున సదరు వేలంలో పాల్గొన దలచేనవారు **తేది: 08-09-2025**న పైకోర్టువారి ఎదుట **ఉదయం గం॥10:30 నిమిషముల** నుండి హాజరుఅయి దిగువ చూపబడిన షెడ్యూలు దాఖలా ఆస్తులను గౌరవనీయులైన పై కోర్టువారి షరతుల ప్రకారము సదరు వేలములో పాల్గొనవచ్చునని యావన్మంది ప్రజానికానికి ఇందు మూలముగా ఈ వేలం ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇ.పి. షెడ్యూలు

ఐటమ్ నెం.1:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి., మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.59/1రు లోని విస్తీర్ణం య.1-84ట్లు, సర్వేనెం.59/2రులోని విస్తీర్ణం య.0-60ట్లు మరియు సర్వేనెం.59/3రు లోని విస్తీర్ణం య.0-20ట్లు వెరశి పై మూడు సర్వేనెంబర్లు కలగలిసిన ఏక ప్రదేశం య.2-64ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** నల్లూరి లక్ష్మీనర్సుగారి భూమి, **దక్షిణం:** ముండ్లమూరి మోహన్‌రావు గారి భూమి, **పడమర:** గుర్రం శ్రీనివాసులు గారి భూమి, **ఉత్తరం:** వంక.
డి.హెచ్‌ఆర్.వాల్యు: **రూ.2,50,000/-**, అమీన వాల్యు: **రూ.3,00,000/-**
మార్కెట్ వాల్యు : సర్వేనెం.59/1 : **రూ.3,23,840/-**, సర్వేనెం.59/2 : **రూ.1,05,600/-** సర్వేనెం.59/3 : **రూ.35,200/-**

ఐటమ్ నెం.2:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.18/4రు లోని విస్తీర్ణం య.2-36ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** గుర్రం శ్రీనివాసులు గారి భూమి, **దక్షిణం:** గుర్రం వెంకట రత్నం గారి భూమి, **పడమర:** తల్లపనేని నర్సమ్మ గారి భూమి, **ఉత్తరం:** కొండ (హిల్).
డి.హెచ్‌ఆర్.వాల్యు : **రూ.2,00,000/-**, అమీన వాల్యు : **రూ.2,50,000/-**
మార్కెట్ వాల్యు: రూ.**4,15,360/-**

ఐటమ్ నెం.3:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.70/3రు లోని విస్తీర్ణం య.1-36ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** వలేటి జయరాం గారి భూమి, **దక్షిణం:** ముండ్లమూరి వెంకటేశ్వర్లు గారి భూమి, **పడమర:** మర్రిపూడి దారి, **ఉత్తరం:** వంక.
డి.హెచ్‌ఆర్.వాల్యు : **రూ.1,30,000/-**, అమీన వాల్యు : **రూ.1,50,000/-**, మార్కెట్ వాల్యు : **రూ.2,39,360/-**

ఐటమ్ నెం.4:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేటగ్రామ సర్వేనెం.71/1రు లోని విస్తీర్ణం య.1-17ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** ముండ్లమూరి వెంకట సబ్బయ్య గారి భూమి, **దక్షిణం:** పోరంబోకు, **పడమర:** గుర్రం సుబ్బయ్య గారి భూమి, **ఉత్తరం:** వలేటి కోటయ్య గారి భూమి.
డి.హెచ్‌ఆర్. వాల్యు: **రూ.1,00,000/-**, అమీన వాల్యు: **రూ. 1,50,000/-**, మార్కెట్ వాల్యు : **రూ.2,05,920/-**

ఐటమ్ నెం.5:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.75/1రులోని విస్తీర్ణం య.1-53ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** నల్లూరి లక్ష్మయ్య గారి భూమి, **దక్షిణం:** వంగేపురం బ్రహ్మయ్య గారి భూమి, **పడమర:** గుర్రం సుబ్బయ్య గారి భూమి, **ఉత్తరం:** వులేటి జయరాములు గారి భూమి.
డి.హెచ్‌ఆర్.వాల్యు: **రూ.1,50,000/-**, అమీన వాల్యు: **రూ.2,00,000/-**, మార్కెట్ వాల్యు : **రూ.2,69,280/-**

ఐటమ్ నెం.6:
ప్రకాశంజిల్లా, పొదిలి స.డి.మర్రిపూడి మండలం, గార్లపేట గ్రామ సర్వేనెం.94/2రులోని విస్తీర్ణం య.2-12ట్లు, మరియు సర్వేనెం.94/3రులోని విస్తీర్ణం య.1-50ట్లు వెరశి పై రెండు సర్వేనెంబర్లు కలగలిసిన ఏక ప్రదేశం య.3-62ట్లు గల భూమికి **హద్దులు:- తూర్పు:** మర్రిపూడి దారి, **దక్షిణం:** పుల్లితు చిన్న సుబ్బయ్య గారి భూమి, **పడమర:** మర్రిపూడి దారి, **ఉత్తరం:** వద్దెల నాగయ్య గారి భూమి.
డి.హెచ్‌ఆర్.వాల్యు : **రూ.3,50,000/-**, అమీన వాల్యు : **రూ.4,00,000/-**, మార్కెట్ వాల్యు. సర్వేనెం.94/2: రూ.3,73,120/-, సర్వేనెం.94/3 : రూ.2,64,000/-

వేలం తేది: 08-09-2025,
ఫర్ధర్ హియరింగ్ తేది:15-09-2025

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

దరిశి, **ఇట్లు: శ్రీ యం.రవీంద్రబాబు,అడ్వకేట్,**
తేది: 20-08-2025 **దరిశి, ప్రకాశంజిల్లా, సెల్ :7396578645**

LOST OF PASSPORT

I, PONUGUMATI RAMU
S/o. PONUGUMATI BRAHMAIAH
R/o.6-168A, Konijedu, Tangutur Mandal, Prakasam District, Andhra Pradesh.
I Have lost my passport on 12.06.2025 while i am tarvelling from konijedu to Tangutur by Motor cycle. **PASSPORT No.J5081601** which was issued at **Dated-19.05.2011 Hyderabad** the said above passport was lost by konijedu to Tangutur on the way.so if any person who traced the Passport contact.
PONUGUMATI RAMU
Cell : 91606 36729

దస్తావేజు పోయినది.

బాపట్ల జిల్లా, వేమూరు మండలం, పెరవలిపాలెం గ్రామంకు చెందిన విష్ణుమొలకల ఝాన్సీలక్ష్మీ, W/o ఈశ్వరరావు (లేటు)కు చెందిన 1-50 ఎకరాల పంటపొలంకు సంబంధించిన సర్వే నెంబర్లు 1085-1,2 కొల్లూరు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంనందు 12.09.2008లో రిజిస్ట్రేషన్ జరిగినది. దస్తావేజు నెంబరు 995/2008, ఈ పొలానికి సంబంధించిన ఒరిజనల్ దస్తావేజు పోయినది. ఈ పొలం యొక్క హద్దులు **తూర్పు:** రేపల్లె మెయిన్ డ్రైన్, **దక్షిణం:** పెరవలి హనుమంతు రావుగారి భూమి, **పడమర:** గణాది సుమతిగారి భూమి, **ఉత్తరం:** ఆర్ & బి రోడ్డు. తాలుకు పొలం దస్తావేజు పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
విష్ణుమొలకల ఝాన్సీలక్ష్మీ
W/o ఈశ్వరరావు(లేటు)
డోర్ నెం.3-10/3,
పెరవలిపాలెం, వేమూరు మండలం,
బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్,
ఫోన్.9014854724

మహారాజశ్రీ అద్దంకి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I. A.No: 798/2024
I. A.No:799/2024
I. A.No:800/2024
O.S.No:286/2015

Between :
కన్నెబోయిన భూలక్ష్మి .....వాది
And
తేలుకుట్ల హనుమాయమ్మ & అదర్స్.. ప్రతివాదులు

To
1) చల్లా వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య వెలమవారిపాలెం గ్రామం, బల్లికురవ మండలం, **(R4)**
2) చల్ల అంజయ్య తండ్రి వెంకటేశ్వర్లు వెలమవారిపాలెం గ్రామం, బల్లికురవ మండలం, **(R5)**
3) చల్లా నాగరాజు తండ్రి వెంకటేశ్వర్లు వెలమవారిపాలెం గ్రామం, బల్లికురవ మండలం, **(R6)**
4) చల్లా వెంకట రాజారావు తండ్రి వెంకటేశ్వర్లు వెలమవారిపాలెం గ్రామం బల్లికురవ మండలం **(R7)**
5) వేలుపు మేనక W/o ఆంజనేయులు వెలమవారిపాలెం గ్రామం, బల్లికురవ మండలం, **(R8)**
6) రావులపల్లి కోటేశ్వరమ్మ W/o చిన్న అంజయ్య, గోకనకొండ గ్రామం, వినుకొండ మండలం, **(R9)**

పై I.A.No:798/2024, I.A.No:799/2024, I. A.No 800/2024లో ఇన్ O.S No:286/2015 నందు L.R పిటీషన్‌లో మిమ్ములను వారసులుగా చేర్చబడినారు. కావున సదరు పై తెల్పబడిన I.A. పిటీషన్‌లో పార్టీలుగా చేర్చియున్నారు. మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను నోటీసులు పంపినను అవి జారీకాబడి ఉండలేదు. కావున శ్రీ కోర్టు వారి అనుమతితో మీకు పేపర్ పబ్లికేషను ద్వారా తెలియజేయడమైనది. ఇందును గూర్చి మీకేమైనా ఆక్షేపణలు మరియు అభ్యంతరములు ఉన్న యెడల తేది:28-08-2025న ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై లిఖితపూర్వకంగా తెలుపుకొనేది. లేనియెడల పైవిషయములను మీ పరోక్షముగా తీర్మానించబడునని మీకు తెలియజేయడ మైనది.

// శ్రీయుత కోర్టు వారి అనుమతితో //

అద్దంకి **బత్తుల రామకోటయ్య**
తేది : 20-08-2025 **వాది తరుపున అడ్వకేట్, అద్దంకి.**
సెల్ నెం :9985049244

గ్రామ పంచాయతీ కార్యాలయము, మూలగుంటపాడు టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 14/2025, **తేది: 20-08-2025.**

ప్రకాశం జిల్లా, శింగరాయకొండ మండలములోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు తేది : 28-08-2025గురువారము,మధ్యాహ్నం 2-00 గం.లకు పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు టెండరు దార్ల సమక్షములో టెండర్లు తెరవబడును. ఆసక్తి గలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండరు ధరావత్తు చెల్లించి రశీదును టెండరు షెడ్యూల్ కి జతపరచవలెను.ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరము	ధరావత్తు
1.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2025-2026 సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్. సామానులు సప్లై చేయుట.	రూ 2,000/-
2.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2025-2026 సంవత్సరమునకు అవసరమైన పి.డబ్ల్యు.యస్. స్కీము సామానులు సప్లై చేయుట.	రూ 2,000/-
3.	2025-2026 సంవత్సరమునకుపి.హెచ్.సిబ్బంది మరియు ఇతర సిబ్బందికి దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు, పాదరక్షలువగైరాలు సప్లై చేయుట.	రూ 2,000/-
4.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2025-2026 సంవత్సరమునకు అవసరమైన కరెంట్ సామానులు సప్లై చేయుట.	రూ 2,000/-
5.	మూలగుంటపాడు గ్రామ పంచాయతీనకు 2025-2026 సంవత్సరమునకు అవసరమైన స్టేషనరీ సామానులు సప్లై చేయుట.	రూ 2,000/-

షరతులు:-
1. టెండరు దారులు జి.యస్.టి., పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను.
2. టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను.
3. గ్రామ పంచాయతీకి ప్రదానముగా కావలసిన పి.హెచ్. సామానులు సున్నం, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ మరియు సోడియం హైపో క్లోరైడ్ మొ.న వాటికి ఎక్కువ ధరలు కోడ్ చేసి మిగిలిన వాటికి తక్కువ ధరలు కోడ్ చేసి టెండరు పొందుటకు టెండరు దారు ప్రయత్నించుటకు పంచాయతీ అంగీకరించబడదు.
4. సరఫరా చేయబడు ప్రతి వస్తువు సరియైన క్వాలిటీ మరియు క్వాంటిటి కలిగి యుండవలెను.
5. రవాణా ఖర్చులు టెండరుదారులే భరించవలెను.
6. సప్లై ఆర్డరు మరియు అగ్రిమెంటుకు అనుగుణంగా టెండరుదారులు వస్తువులను సరఫరా చేయవలసి ఉంటుంది.
7. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి పేమెంట్ చెయ్యబడును.
8. టెండరును ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు.
9. అనివార్య కారణముల వలన టెండరు తేదిని రద్దుపరచే అధికారము పంచాయతీ కార్యదర్శి గారికి కలదు.

(సం) ఆర్. రమేష్‌బాబు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మూలగుంటపాడు

బాలిక కిడ్నాప్ కేసులో నిందితులు అరెస్టు

వివరాలు వెల్లడించిన డీఎస్పీ నాగరాజు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాచర్ల మండలం అనుమలవీడులో జరిగిన బాలిక కిడ్నాప్ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. చోళ్లవీడు గ్రామానికి చెందిన గోతం ప్రవీణ్ కుమార్, గోతం శివాజీ, తెలంగాణకు చెందిన చిన్నమాధవుని శతర్‌రాజు అనే ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి నేరానికి ఉపయోగించిన కారును, 3 సెలఫోన్లు, దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం గిద్దలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు వివరాలను డిఎస్‌పి యు.నాగరాజు వెల్లడించారు.

చోళ్లవీడుకు చెందిన గోతం ప్రవీణ్ కుమార్, గోతం శివాజీలు అన్నదమ్ములు. వీరి అక్కను అనుములవీడుకు చెందిన మూడమంచు కొండగురవయ్యకు ఇచ్చి పెళ్లి చేశారు. మూడమంచు కొండ గురవయ్య, కిడ్నాప్‌నకు గురైన అంజలి తండ్రి పాపయ్య అన్నదమ్ములు. కొండ గురవయ్య చెల్లెలు గురుదేవి వద్ద ఓ కారును రూ.1,70,000 లకు నిందితుడు గోతం ప్రవీణ్ కొనుగోలు చేశాడు. కారు పైన ఉన్న ఫైనాన్స్‌ను ప్రవీణ్‌కుమార్ కట్టుకొనే విధంగా మాట్లాడుకొని కారును హైదరాబాద్ తీసికొని వెళ్లి, ఆరు నెలలు వాడుకొన్నారు. ఇఎంఐలు కట్టకపోవడంతో ఫైనాన్స్ వారు కారును తీసుకెళ్లారు. దీంతో గోతం ప్రవీణ్ కుమార్ గురుదేవికి విషయం చెప్పి అంత డబ్బు ఫైనాన్స్ వారికి కట్టలేనని, తాను ఇచ్చిన

మాట్లాడుతున్న డీఎస్పీ నాగరాజు

రూ.1,70,000 తిరిగి ఇవ్వాలని అనేకమార్లు అడిగాడు. కానీ ఆమె డబ్బులు ఇవ్వటానికి తిరస్కరించింది. దీంతో గోతం ప్రవీణ్ కుమార్ ఆ డబ్బుల విషయం గురించి మూడమంచు పాపయ్య (బాలిక తండ్రి)తో మాట్లాడాడు. మీ చెల్లెలు గురుదేవికి తాను ఇచ్చిన రూ.1,70,000 తిరిగి ఇప్పించాలని అడిగాడు. దీంతో పాపయ్య ఆ విషయం తన వద్ద మాట్లాడవద్దని, ఆమెనే అడగండని చెప్పేశాడు. డబ్బులు ఎంతకీ రాకపోయేసరికి వారి వద్ద నుంచి ఎలాగైనా డబ్బులు వసూలు చేయాలనే దురుద్దేశంతో పాపయ్య కూతురిని కిడ్నాప్ చేసి డబ్బులు రాబట్టాలని నిర్ణయించుకున్నారు. వీరికి స్నేహితుడైన హైదరాబాద్‌కు చెందిన శరత్‌రాజుతో కలిసి ఈ నెల 11వ తేదీన గిద్దలూరులో ఆకుల ప్రసాద్ వద్ద ఏపి 39 డికె 2047 నెంబరు గల కారును బాడుగకు తీసుకున్నారు. ఈ నెల 12న ఉదయం 7 గంటల సమయంలో ముగ్గురు నిందితులు రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలో జడ్పీ స్కూల్ ప్రహరీ గోడ పక్కన వేచి వున్నారు. ఈ సమయంలో బాలిక తండ్రి పాపయ్య అంజలిని స్కూల్‌లో వదిలిపెట్టి వెళ్లాడు. ప్రవీణ్ కుమార్, శివాజీలు తమను గుర్తు పడతారేమోనని వారు కార్లోనే ఉండి, చిన్న మాధవుని శరత్‌రాజును స్కూల్ లోపలికి పంపారు. అతను మాయమాటలు చెప్పి బాలికను కారు వద్దకు తీసుకొనివచ్చాడు. అనంతరం ముగ్గురు కలిసి అంజలిని బలవంతంగా కారులో ఎక్కించుకొని అక్కడ నుంచి రంగారెడ్డిపల్లి మీదుగా అనంతపూర్-అమరావతి జాతీయ రహదారిలో మార్కాపురం వైపు వెళ్తుండగా ప్రవీణ్ కుమార్, శివాజీల బావ మూడమంచు కొండ గురవయ్య ఫోన్ చేసి తన అన్న పాపయ్య కూతురును స్కూల్ నుంచి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కారులో ఎక్కించుకొని వెళ్లారని చెప్పాడు. ఈ విషయంపై బాలిక తల్లిదండ్రులు రాచర్ల పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టడంతో గమనించిన నిందితులు భయపడి బాలిక బంగారం ఉంగరాన్ని లాక్కొని పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు వద్ద బాలికను వదలి వెళ్లిపోయారు. కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టి నిందితులు గిద్దలూరులోని ప్రతాపరెడ్డి కాలనీలో ఉండగా అరెస్టు చేశారు. ఎస్డిపిఒ మార్కాపురం స్వీయ పర్యవేక్షణలో నిందితులను అరెస్టు చేసిన గిద్దలూరు రూరల్ సిఐ జె.రామకోటయ్య, రాచర్ల ఎస్ఐ పి.కోటేశ్వరరావు, సిబ్బందిని జిల్లా ఎస్పి ఆర్ దామోదర్ అభినందించినట్లు డిఎస్పి నాగరాజు తెలిపారు.

టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

కొప్పోలు నుంచి కొత్తపట్నం వరకు విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-కొత్తపట్నం

టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. బుధవారం కొప్పోలు నుంచి అల్లూరు, కొత్తపట్నం, రెడ్డిపాలెం మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ట్రాక్టర్లతో భారీగా ర్యాలీ

మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో కేవలం బటన్ నొక్కడం మాత్రమే జరిగిందని ప్రజల సంక్షేమం అభివృద్ధి మర్చిపోయారని తెలిపారు. ఇటీవల స్త్రీశక్తి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అవకాశం కల్పించిందన్నారు. గతంలో మండల పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రస్తుతం ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవాలన్నారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత మూడు కోట్ల 92 లక్షలతో మండలంలో సీసీ రోడ్లు వేయించామన్నారు. ఈతముక్కల, కొత్తపట్నం కెనాల్ వద్ద బ్రిడ్జి ఇప్పటికీ వేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పల్లెపాలెంకు త్వరలోనే హార్బర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఒంగోలు మార్కెట్లో ఇటీవల తొలగించిన కూరగాయలు పూల వ్యాపారస్తులకు దగ్గర్లోనే స్థలాన్ని ఏర్పాటు చేసి అక్కడ షాపులు కట్టిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్ మాట్లాడుతూ మూడు వేల మంది కౌలు రైతులు చనిపోతే వారికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష రూపాయలు బీమా వర్తించే విధంగా చేశారన్నారు. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలన్నారు. కొప్పోలు నుంచి కొత్తపట్నం వరకు రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని అమర శంకర్, రాధాకృష్ణ, రమాదేవి, అపర్ణ, జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు రాయపాటి పద్మజ, మండల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

నాయకులు గేనం సుబ్బారావు, రామచంద్ర గౌడ్, బలగాని వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసులు రెడ్డి, పల్లెపాలెం మాజీ సర్పంచ్ ప్రభు ప్రకాష్, పిదేవ ప్రసాద్, సింగిరి శ్రీనివాసులు, లక్ష్మణ్ రెడ్డి, కొత్తపట్నం యూత్ అధ్యక్షులు పురిని శివ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న కుంతూరి సుబ్బారెడ్డి

విజయోత్సవ ర్యాలీ సందర్భంగా కొత్తపట్నం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో యువ నాయకులు కుంతూరి సుబ్బారెడ్డి అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. దామచర్లను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఇదే కార్యక్రమంలో బీసీ నాయకులు బొబ్బల బాలాజీ కూడా దామచర్లను శాలువాతో సత్కరించారు. దీంతో కొత్తపట్నం తెలుగుదేశం నాయకులకు మంచి ఆర్థిక భరోసా కలిగిన నాయకులు పార్టీలో చేరడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గ్రూపులు, గొడవలు, వివాదాలు లేకుండా పార్టీ ప్రతిష్ట పెంచాలని పిలుపునిచ్చారు.

271 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలంలో బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని పెద్ద కండ్లగుంట, అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెంకు చెందిన రైతులు 1106 బేళ్లను వేలానికి తీసుకుని వచ్చారు. అందులో 835 బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారుల వివిధ కారణాలతో 271 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.281, కనిష్ట ధర కేజీ రూ.140, సరాసరి ధర కేజీ రూ.242.42గా నమోదయింది. వేలంలో 24 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల నిరోధక చట్టం తేవాలి

ప్రజాశక్తి-పామూరు

మూఢనమ్మకాల నిరోధక చట్టాలను తీసుకురావాలని జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ చెన్న కృష్ణయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక పామూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శాస్త్ర దృక్పథా దినోత్సవం ఆదిత్య జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ టి.చెన్నకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో చిన్ననాటి నుంచే శాస్త్రీయ ఆలోచన విధానం అలవర్చుకోవలన్నారు. తమ జీవితంలో రోజువారి కార్యకలాపాలలో సైన్స్ దాగి ఉందని తమ తినే పదార్థాలను, ఉన్న కల్తీని విద్యార్థులకు తెలియజేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవలన్నారు. ప్రతి విషయంలో ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నల ద్వారా ముందుకు నడవాలని తమ కుటుంబంలో మూఢనమ్మ

మాట్లాడుతున్న చెన్న కృష్ణయ్య.

కాల పట్ల అవగాహన కల్పించాలని, తమ చదివే సైన్స్ నిత్యజీవితంలో ప్రాక్టికల్ పద్ధతిలో ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు శంకర్ మాట్లాడుతూ నరేంద్ర బాల్కర్ వర్ధంతిని గుర్తు చేసుకుంటూ మహారాష్ట్రలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-రేపల్లె

ఉరేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన రేపల్లె పట్టణంలోని 3వ వార్డులో బుధవారం చోటు చేసుకుంది. సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాల ప్రకారం.. కోనేటి రాజేష్ కుమార్‌కు లావణ్యతో 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. రాజేష్ కుమార్ మద్యానికి బానిసై భార్యని హింసిస్తూ మద్యానికి డబ్బులు ఇవ్వలేదని చనిపోతానని బెదిరించి బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ మల్లికార్జునరావు తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

రాజేష్ కుమార్ మృతదేహం

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కొత్తపట్నం మండలానికి చెందిన బాలికకు అల్లూరు గ్రామానికి చెందిన బత్తుల చంటి అలియాస్ విల్సన్ ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. 2019 జనవరిలో బాలిక తల్లిదండ్రులు చర్చికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో బాలికకు మాయమాటలు చెప్పి శారీరకంగా దగ్గరయ్యాడు. ఆ తరువాత కూడా తల్లిదండ్రులు ఇంటిలో లేని సమయంలో పలుమార్లు వచ్చి వెళ్లాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే నిన్ను, నీ తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించాడు. దీంతో బాధితురాలు భయంతో ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పలేదు. కొన్ని రోజులు గడిచిన తర్వాత బాలిక అనారోగ్యంగా ఉండటంతో, తల్లిదండ్రులు ఒంగోలులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా, గర్భిని అని డాక్టర్లు తెలిపారు. తల్లిదండ్రులు గట్టిగా ప్రశ్నించడంతో బాలిక అసలు విషయం వివరించింది. కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదుతో అప్పటి ఎస్సై ఎం.శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. అప్పటి ఒంగోలు డిఎస్పీ కె.వి.వి.యన్.వి ప్రసాద్ కేసు దర్యాప్తు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో ఒంగోలులోని గౌరవ పోక్సో కోర్టు జడ్జి కె.శైలజ నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారు. అదే విధంగా బాధితురాలికి రూ.3 లక్షలు, బాబుకు రూ.3 లక్షలు పరిహారం అందేలా చూడాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థను కోర్టు ఆదేశించింది. ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన అప్పటి ఎస్సై ప్రస్తుత ఒంగోలు టు టౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు, ప్రస్తుతం ఉన్న కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, కోర్ట్ లైజన్ ఎఎస్సై ఇ.వి.స్వామి, కానిస్టేబుల్ యం.యల్లమంద, కొత్తపట్నం కోర్టు కానిస్టేబుల్ కె.ప్రసాద్ రావులను, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

వ్యభిచార గృహాలపై దాడి

నలుగురు మహిళలు, నిర్వాహకుల అరెస్టు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణంలో వ్యభిచారం నిర్వహిస్తున్న గృహాలపై పట్టణ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. పట్టణంలో వివేకానంద కాలనీ, ప్యాడిసన్ పేటలో వ్యభిచారం నిర్వహిస్తున్న గృహాల్లో దాడులు చేసి నలుగురు మహిళలను, ఒక యువకుడు, ఇద్దరు నిర్వాహకులను పట్టణ సిఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు విజయ్ కుమార్, చంద్రావతి, పోలీస్ సిబ్బంది ప్రభాకర్, మనోజ్, పోతురాజు, కాటమరాజు, మహిళా కానిస్టేబుల్ రవి కుమారి పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలంలో గతంలో పట్టుబడిన లిక్కర్ బాటిల్‌లను జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు హనుమంతునిపాడు ఎస్ఐ కె.మాధవరావు ధ్వంసం చేశారు. 53 లిక్కర్ బాటిళ్లను, 3.5 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. అనంతరం గతంలోని లిక్కర్ కేసు రికార్డులను పరిశీలించారు.

ఆనందబాబుకు అభినందనలు

ఆనందబాబు

ప్రజాశక్తి -రేపల్లె

కంచెర్ల ఆనందబాబు ఒడిశా లోని గనుపూర్‌లోనున్న జిఐఇటి యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఇఇ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ హిహెడి డిగ్రీ అందుకున్నారు. ఆయన తన డాక్టరల్ పరిశోధనను ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్స్‌లో ఆప్టిమైజ్డ్ కంట్రోలర్స్‌తో కూడిన నవల డిసి-డిసి కన్వర్టర్ల డిజైన్ మరియు పనితీరు విశ్లేషణ అనే అంశంపై విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పరిశోధన డాక్టర్ ఎన్. భాను ప్రసాద్ మరియు డాక్టర్ డి. రవికిశోర్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఆయన పరిశోధన ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో ఉపయోగించే పవర్ ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ సామర్థ్యాన్ని మరియు విశ్వసనీయతను మెరుగుపరచడంపై దష్టి సారించింది. ఈ అధ్యయనం సస్టైనబుల్ మొబిలిటీ సొల్యూషన్స్ అభివద్ధికి విశేషంగా తోడ్పడుతుంది. ఈ సందర్భంగా ఆనందబాబుకు పలువురు అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసరావు

రీసర్వేపై తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మండలంలో మూడవ దశ రీ సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని తహశీల్దారు మేకా శ్రీనివాసరావు తెలిపారు. రెవెనూవ్య కార్యాలయంలో రీసర్వేపై విఆర్‌ఒలు, సర్వేయర్లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మూడవ దశ రీసర్వే ఆరు రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించున్నట్లు తెలిపారు. ముందుగా ప్రభుత్వ భూములను గుర్తించటం, రైతుల భూములకు సంబంధించి అడంగల్-1బి నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం కష్ణా నదికి వరద ప్రవాహం కొనసాగుతున్నందున లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు శాంత లక్ష్మి, సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్‌ఐ శివరామకష్ణ, ఫణి కుమార్ , విఆర్‌ఎలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రైతులు దమ్ము చక్రాల ట్రాక్టర్లను రోడ్ల మీద నడిపేటప్పుడు రబ్బరు తొడుగులను ఉపయోగించాలని రవాణా శాఖ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ అంకమ్మరావు, కిషోర్ బాబు సూచించారు. మండల పరిధిలోని జాతీయ రహదారిపై బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం వ్యవసాయ పనుల దష్ట్యా రైతులు దమ్ము చక్రాల ట్రాక్టర్లను రహదారులపై తీసుకురావడం వల రోడ్లు పాడవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంతో ప్రధాన రహదారుల పైకి వచ్చేటప్పుడు ట్రాక్టర్లకు రబ్బర్లను బిగించాలన్నారు. అదనపు లోడ్‌లతో రాకపోకలు సాగిస్తే జరిమానాలు విధిస్తామని వారు హెచ్చరించారు.

శిక్షణా తరగతులకు ఎంపిడిఒ

ప్రజాశక్తి -అమీతలూరు

అమృతలూరు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వినయ్ కుమార్ ఈనెల 21 నుంచి 23 వరకూ విజయవాడ కానూరులో 'ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీ' అనే కార్యక్రమంపై నిర్వహిస్తున్న శిక్షణా తరగతులుకు హాజరు కానున్నారు. దీంతో మూడు రోజులపాటు మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి బి. మధుసూదన్ ఇన్‌ఛార్జి ఎంపీడీవో గా వ్యవహరిస్తారు. ఉప మండల పరిషత్తు అభివద్ధి అధికారిగా గోవాడ గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్.కోమలి వ్యవహరిస్తారని ఎంపిడిఒ వినయ్ కుమార్ తెలిపారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

- ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు
- చీరాలలో సిఐటియు జిల్లా ప్రథమ మహాసభ
- మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల భారీ ర్యాలీ

మాట్లాడుతున్న కె. ఉమా మహేశ్వరరావు

ప్రజాశక్తి-చీరాల

మున్సిపల్ రంగ కార్మికులు, ఉద్యోగుల సమస్యలకు ఐక్య పోరాటాల ద్వారానే పరిష్కారం లభిస్తుందని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు తెలిపారు. సిఐటియు బాపట్ల జిల్లా ప్రథమ మహాసభస్థానిక ఎస్.జె. రంగనాయకులు బాపనమ్మ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహిం చారు. తొలుత ఋన్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు రైల్వే స్టేషన్, గడియార స్తంభం సెంటర్, కూరగాయల మార్కెట్ రోడ్, ముంతావారి సెంటర్ ప్రధాన రహదారులపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించారు. సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాపకింద నీరులా వర్క్ ఔట్సోర్సింగ్ విధానాన్ని ముందుకు తెస్తుందన్నారు. దీని వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపిన కూటమి పార్టీలు, అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించి కార్మికులను మరింత ఇబ్బందుల్లోకి నెడుతున్నారని విమర్శించారు. ఉద్యోగాలను పర్మినెంట్ చేయడం, సమాన పనికి సమాన వేతనం చట్టబద్ధ సౌకర్యాల అమలు, రిటైర్మెంట్ ప్రయోజనాల హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత సమ్మె కాలపు ఒప్పందాలను కూడా అమలు చేయకపోవడంతో మరోసారి ఐక్య పోరాటం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్. మణిలాల్, ఉపాధ్యక్షుడు ఎం. వసంతరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె. సామ్రాజ్యం, సిఐటియు చీరాల పట్టణ అధ్యక్షుడు ఎన్. బాబూరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్, ఎల్‌ఐసి ఐసిఇయు నెల్లూరు డివిజన్ కార్యదర్శి రామిరెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు గేరా క్రాంతి సాగర్, దుడ్డు సామేలు, యేండ్లురి సింగయ్య, నూతలపాటి రాజు, కట్ట కోటేశ్వరరావు శివ నాగేశ్వరరావు, సురేష్, జి. కోటేశ్వరి, బడుగు కుమారి, రాజేశ్వరి. ఎండ్లూరు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు, కార్మికులు

బధిర యువతిపై దాడి చేసిన
నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి -బాపట్ల

బాపట్ల జిల్లా కారంచేడు గ్రామానికి చెందిన మూగ, చెవిటి యువతి పొదిలి దేవిక విచక్షణ రహితంగా దాడి చేసిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చల్లారామయ్య డిమాండ్ చేశారు. వేదుళ్ళపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో దేవిక వాంగ్మూలం అధికారిక నిర్ధారణ నమోదు చేశారు. ఈ సందర్భంగా బాధిత విద్యార్థిని దేవికను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా చల్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగులపై అనేక చోట్ల పలు రకాలుగా దాడులు జరుగుతున్నట్లు తెలిపారు. వికలాంగుల చట్టం ప్రకారం నిందితులకు కఠిన శిక్షలు విధించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కొందరు వికలాంగుల చట్టాలను నేరుగార్చే విధంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దాడి చేసిన వారికి సహకరిస్తూ వికలాంగులకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాలను కఠిన తరం చేసి వికలాంగులకు రక్షణ కల్పించాలన్నారు. దేవిక కు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాసంఘాల నాయకులు కె.శరత్ రాజ దయాసీలం, బాధితురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

బాధితురాలితో ప్రజాసంఘాల నాయకులు.

ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పింఛన్లు పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి-కొల్లూరు

పింఛన్ల పరిశీలనలో భాగంగా తొలగించిన వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో దాదాపు 200 పెన్షన్లు నిలుపుదల చేసినట్లు తెలిపారు. వాటిని వెంటనే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. తోకలవాని పాలెం, ఆవులవారి పాలెం గ్రామ వికలాంగులతో కలిసి ఎంపిడిఒకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తోకలవాని పాలెం గ్రామ సర్పంచి టి. కష్ణమోహన్ మాట్లాడుతూ కొల్లూరు మండలంలో 200 పెన్షన్లు వెరిఫికేషన్ తొలగించినట్లు తెలిపారు. వీరిలో ఎక్కువమంది కి పెన్షనే జీవనాధారమని తెలిపారు. పెన్షన్లు ఆపివేయడంతో వికలాంగులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు అర్హత ఉన్న వికలాంగుల అందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొనిగల సుబ్బారావు, పాల్గొన్నారు.

శక్తియాప్‌తో ఉపయోగం : ఎస్ఐ

ప్రజాశక్తి -కొల్లూరు

శక్తి యాప్ మహిళల భద్రతకు ఎంతోగానో ఉపయోగ పడుతుందని కొల్లూరు ఎస్ఐ జానకి అమరవర్ధన్ తెలిపారు. స్థానిక శ్రీ సాయి వాసవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రేపల్లె సబ్‌డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలికలకు శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత దానిని ఎలా ఉపయోగించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు, ఆపదలో ఉన్నప్పుడు భయ పడకుండా ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాల గురించి వివరించారు. శక్తి యాప్ రక్షణ కవచం లాగా పనిచేస్తుందన్నారు. శక్తి యాప్ ద్వారా బాలికలు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు కేవలం ఒక బటన్ నొక్కడం ద్వారా తక్షణమే పోలీసుల సహాయం పొందవచ్చునని తెలిపారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్ బృందం, పాఠశాల యాజమాన్యం, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

అంతరజిల్లా బదిలీలకు మార్గదర్శకాలు విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అంతర్ జిల్లాల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ లో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల అంతర్ జిల్లా బదిలీలకు సంబంధించి బుధవారం నాడు మార్గదర్శకాలు జారీ చేసింది. స్పౌజ్ (జీవితం భాగస్వామి ప్రాతిపదికన) మ్యూచ్యువల్ పరస్పర ప్రాతిపదికలో మాత్రమే ఈ బదిలీలు అనుమతించబడతాయని పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ రామరాజు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 21 నుంచి 24 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. ఆగస్టు 22 నుంచి 25 వరకు మండల విద్యాశాఖ అధికారుల ధవీకరణ జరుగుతుంది. జిల్లా విద్యాశాఖాధికారుల ధవీకరణ ఆగస్టు 23 నుంచి 26 వరకు పూర్తవుతుంది. అనంతరం ఆగస్టు 27న పాఠశాల విద్య డైరెక్టర్ కు దరఖాస్తులు సమర్పించబడతాయి. ఆగస్టు 28, 29 తేదీల్లో డైరెక్టర్ స్థాయి పరిశీలన అనంతరం ఆగస్టు 30న ప్రభుత్వానికి తుది జాబితా సమర్పించబడుతుంది. ఈ బదిలీలు ప్రభుత్వ ఆమోదం పొందిన తరువాత మాత్రమే అమల్లోకి వస్తాయని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది.

2734 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

పొగాకు కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి మార్పూ లేదు. బుధవారం నాడు 2734 బేళ్లు తిరస్కరించారు. ఈ రోజు రెండు రీజియన్స్ పరిధిలో 8025 బేళ్ళ ఆక్షన్‌కి రాగా 5291 బేళ్ళ అమ్ముడుపోయాయి. నల్ల రేగడి నేలల పరిధి లోని ఒంగోలు 1, 2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి వేలం కేంద్రాల్లో 4572 బేళ్లు ఆక్షన్ కు తేగా 3137 బేళ్లు కొనుగోలు చేశారు. ఇక్కడ 1435 బేళ్లు తిరస్కరించారు. కిలో రూ కనిష్ఠ ధర రూ.139కి పడి పోయింది. కాగా గరిష్ట ధర రూ 281లు పలికింది, సగటున కిలో రూ.215.42 పైసలు పలికింది. కాగా లైట్ సాయిల్ పరిధిలో పొదిలి, కనిగిరి, కందుకూరు 1, 2, డిసి పల్లి కేంద్రాల్లో 3453 బేళు ఆక్షన్ కు తేగా 2154 బేళ్లు కొనుగోలు జరగ్గా స్థాయిలో 1,298 బేళ్లు తిరస్కరించారు. ఇక్కడ కిలో గరిష్ట ధర రూ.282 కాగా ఇక్కడ కనిష్ఠ ధర రూ.17కు దిగజారింది. సగటున కిలో రూ.217.55 పలికింది.

వినాయక మండపాల కోసం..

పోలీస్ యాప్‌లో నమోదు తప్పనిసరి

తాలూకా సిఐ విజయకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాట్లాడుతున్న తాలూకా సిఐ విజయకృష్ణ

వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవటానికి మండపం కమిటీ మెంబర్లు పోలీసుల అనుమతి కోసం పోలీస్ యాప్‌లో నమోదు చేసుకోవాలని తాలూకా సిఐ విజయకృష్ణ తెలిపారు. బుధవారం నాడు స్టేషన్‌లో ఆయన మీడియా తో మాట్లాడుతూ తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి పండగ సందర్భంగా విగ్రహాలు పెట్టుకున్న కమిటీ మెంబర్లకు పలు సూచనలు చేశారు. మండపాల వద్ద మత్తు పానీయాలు సేవించరాదని.. మద్యం సేవించి హాజరు కాకూడదని తెలిపారు. మైకులు, డిజెలు తక్కువ సౌండ్ తో వినియోగించుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి సమయాల్లో కూడా కమిటీకి సంబంధించిన మెంబర్స్ కొంతమంది లేక ఒక్కరైనా ఉండేవిధంగా ఉండాలన్నారు. వాలంటీర్స్‌ను నియ మించుకొని ఉండాలని చెప్పారు. పొలిటికల్ స్పీచెస్ మరియు ఇతర మతాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడ రాదని పేర్కొన్నారు. అసభ్యకరమైన నృత్యాలు, డాన్సులు నిషేధమన్నారు. కనీసం రెండు సీసీ కెమెరాలను అమర్చుకొని ఉండాలని తెలిపారు. నిమజ్జనాల సందర్భంలో మత్తు పానీయాలు సేవించి కాలువలు లేదా సముద్రాలు వద్దకు వెళ్ళరాదని తెలిపారు. కరెంటు పోల్స్ దగ్గరగా గానీ, లేదా మురుగు కాలువల పైన గానీ విగ్రహాలను పెట్టరాదని పేర్కొన్నారు. కమిటీ మెంబర్స్ ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాలన్నారు. గొడవలకు పాల్పడేవారిని గుర్తించి పోలీసు వారికి సమాచారం అందించాలని చెప్పారు.

ఒంగోలు కార్పొరేషన్ ఆదర్శంగా నిలవాలి

- వీధికుక్కల కట్టడికి చర్యలు
- కలెక్టర్ అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై మున్సిపాలిటీలు దృష్టి సారించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆయా విషయాలలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కె. వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఒంగోలుతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల వారీగా కార్యాలయంలో ఉన్న పారిశుధ్య కార్మికుల వివరాలు, ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, డ్రైనేజీలను శుభ్రం చేయటం, తాగునీటి సరఫరా పై ప్రధానంగా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దష్టి పెట్టాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్నందున పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. డ్రైనేజీలను శుభ్రం చేయటానికి ఒంగోలు నగరంలో 15 రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వీధి కుక్కలను కట్టడి చేయటం, వాటికి వ్యాక్సిన్ వేయించడం పైనా దష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్లతో పాటు పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

మహిళా సమస్యల పరిష్కారం కోసం

విశాల ఐక్య ఉద్యమాలు

ఐద్వా జిల్లా మహాసభల నిర్ణయం

మాట్లాడుతున్న మస్తాన్‌బీ

ప్రజాశక్తి-కొండపి

మహిళలు సామాజికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, మద్యం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఐద్వా ప్రకాశం జిల్లా మహాసభలు నిర్ణయించాయి. బుధవారం మహాసభను ఉద్దేశించి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.కె మస్తాన్‌బీ మాట్లాడుతూ కేంద్ర నేర పరిశోధనా సంస్థ వివరాల ప్రకారం ఏడాదికేడాది మహిళలపై నేరాలు, ఘోరాలు తీవ్ర రూపం దాలుస్తున్నాయని అన్నారు. సమాజంలో ఉన్న పితృస్వామిక భావజాలం దీనికి అన్ని విధాలా తోడ్పడుతుందని విచారం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు ఈ భావజాలాన్ని నెత్తికెత్తుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, మనధర్మశాస్త్రాన్ని నెత్తికెత్తుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ భావజాలానికి వ్యతిరేకంగా సమైక్య ఉద్యమాలను నిర్మించాలని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండే దేశంలో మహిళలు సమానత్వం కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే మహిళలకు సంపూర్ణ రక్షణ ఉందని అన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ మూడేళ్ల ఉద్యమ సమీక్ష, భవిష్యత్తు కర్తవ్యాల నివేదికపై మండలాల వారీగా చర్చలు జరిపి కార్యదర్శి నివేదికను తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పీ కల్పన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి సంఘీభావ సందేశాలు ఇచ్చారు. ప్రజానాట్య మండలి గాయకులు సుజాత, ఏ సూరిబాబు, వి. రూబెన్, మల్లెల బాబురావు బృందం ఆలపించిన మహిళా గీతాలు ప్రేక్షకులను అలరింపజేశారు. చివరిగా ఆహ్వాన సంఘం తరపున కేజీ మస్తాన్, మల్లెల కొండయ్య, అంగలకుర్తి బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ మహాసభల జయప్రదానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ధర్నా చేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లు

ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఎల్ఐసి యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) అఖిల భారత కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా ఒంగోలు ఎల్ఐసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ఒంగోలు బ్రాంచి అధ్యక్షులు యం.తిరుపతినాయుడు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, ఎల్ఐసిని బలహీనం చేసే నిర్ణయాలను విరమించుకోవాలని, ప్రొఫెషనల్ టాక్స్ పాత బకాయిలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి ఉద్యోగుల తరపున ఐసియయు బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, కేశవరావు ధర్నాకు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.వెంకట్రావు, సి.హెచ్.వి.సుబ్బారెడ్డి, పి.ఆంజనేయులు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నెహ్రూనగర్ స్కిల్ సెంటర్‌లో తనిఖీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు అర్బన్ నెహ్రూనగర్‌లోని స్కిల్ సెంటర్‌ను బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా బీటిటిసి (బ్లాక్ టెక్నికల్ టీచింగ్ సెంటర్) అధికారులు కుట్టు శిక్షణ పొందుతున్న లబ్ధిదారులకు నాణ్యమైన శిక్షణ అందించేలా చూడాలని సిబ్బందికి సూచనలు చేశారు. ట్రైనింగ్ సెంటర్‌లో అందిస్తున్న శిక్షణ పట్ల లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. కాగా శిక్షణ తుది దశకు చేరినందున రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

'డీఎస్సీ' అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో డీఎస్సీ-2025లో ఎంపికైన 629 పోస్టుల అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ స్థానిక ఒంగోలు సమీపంలోని చెరువుకొమ్ముపాలెం వద్ద సరస్వతి జూనియర్ కళాశాల భవనంలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎ.కిరణ్‌కుమార్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల మొబైల్‌కి వెరిఫికేషన్ తేదీ, సమయానికి సంబంధించిన సందేశం అందుతుందన్నారు. సంబంధిత సందేశం అందుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఆ తేదీలో హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో తీసుకురావాలని తెలిపారు. అంతేకాక మూడు సెట్ల అటెస్టెడ్ కాపీలను కూడా సమర్పించాలన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో సిబ్బంది ప్రవర్తనతో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, పరిశ్రమలకు విద్యుత్ డిమాండ్ - సరఫరా, పిఎం సూర్యఘర్, ఆర్‌డిఎస్ఎస్ పనులు, స్మార్ట్ మీటర్లు, కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణ పనుల్లో పురోగతి, సిబ్బంది -ఖాళీలు, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం, ఐవిఆర్ఎస్. సర్వేలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్, వంటి అంశాలపై ఆమె సమీక్షించారు. ఆయా అంశాలపై ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఖాళీగా ఉన్న ఏఈఈ. పోస్టులను భర్తీ చేయటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్వహణ విధులు చేస్తున్నామన్నారు. కలెక్టర్ స్పందిస్తూ పనిచేసే ప్రాంతంలోనే సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఈఈలు, డిఈఈలు, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

మెరిట్ సర్టిఫికెట్ అందుకుంటున్న శిద్దా శృతి

శిద్దా శృతికి మెరిట్ సర్టిఫికెట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారతీయ కళలు మరియు సంస్కృతి ఉత్సవంలో ప్రముఖ వ్యాపారవేత్త శిద్దా సుధీర్ సతీమణి శిద్దా శృతి ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో స్వర మహతి కళా పరిషత్ మరియు తెలంగాణ ప్రభుత్వ భాష మరియు సంస్కృతి విభాగం సౌజన్యంతో సజనోత్సవ్ - 2025 జాతీయ స్థాయి పోటీ (ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్) నిర్వహించారు. భారతీయ కళలు మరియు సంస్కృతి ఉత్సవంలో శిద్దా శృతి మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా శృతి సుధీర్‌ను ఘనంగా సన్మానించారు.

45 ప్రజాశక్తి
శుభాకాంక్షలు
పేద బడుగు బలహీన వర్గాల
సంక్షేమం కోసం పాటు పడుతూ,
నిరంతరం ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ..
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో
ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం
సందర్భంగా జర్నలిస్టు మిత్రులకు
వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమానులు
కె.వి.ఎస్.కె.రెడ్డి
గిద్దలూరు, ప్రకాశం జిల్లా

పరిసరాల పరిశుభ్రతతో దోమల నివారణ

నివాళులర్పిస్తున్న నాయకులు

రాజీవ్‌గాంధీకి నివాళి

ప్రజాశక్తి-బాపట్ల

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన స్ఫూర్తి దాత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ బాపట్లా జిల్లా అధ్యక్షుడు దోనేపూడి రవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలులు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోడుబోయిన గిరి, బహుజనశక్తి పట్టణ అధ్యక్షుడు గోళ్ళమూడి కిరణ్ కుమార్, నాయకులు పెదపాల సుబ్బారెడ్డి , దగ్గుమల్లి రాజు, మాజీ కౌన్సిలర్ నక్కల రాంబాబు, యుగంధర్, దాసు పాల్గొన్నారు.

పోలీసు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి -కొల్లూరు : వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ జానకి అమరవర్ధన్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. వినాయక చవితి పండుగను మండల ప్రజలందరూ తమ ంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా నిర్వహిం చుకోవాలన్నారు. గణేష్ విగ్రహం ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసు కోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి గొడవలు సష్టిస్తే వారిపై బైండోవర్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అన్నదానం నిర్వహిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-అద్దంకి

శ్రీరాముడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా శింగరకొండలోని శ్రీరామ వద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. సుమారు దాదాపు 350 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ రామ వద్ధాశ్రమ అధ్యక్షుడు రావూరి రంగయ్య మాట్లాడుతూ ప్రతి నెలా పునర్వసు నక్షత్రం రోజున తమ ఆశ్రమంలో వృద్ధులు, భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎక్సైజ్ పోలీసు స్టేషన్ సందర్శన

ప్రజాశక్తి-అద్దంకి : జిల్లా డిప్యూటీ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌ను బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బార్ పాలసీ 2025- 28 సంవత్సరాలకు గాను నగర పంచాయతీ ఓ బార్ నోటిఫైడ్ చేసినట్లు తెలిపారు. బార్ లైసెన్స్ దారులకు, వైన్ షాప్ లైసెన్సుదారులకు మరియు కొత్తగా బార్ లైసెన్స్ పొందిన వారి ప్రయోజనాలను క్లుప్తంగా వివరించారు. రిఫైనబుల్ అప్లికేషన్ ఫీజు రూ.5 లక్షలఉంటుందన్నారు. అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు పదివేలు చెల్లించాలన్నారు. ఒక సంవత్సరానికి లైసెన్స్ ఫీజు రూ.35 లక్షలు ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున పెరుగు తుందన్నారు. 21 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28న వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

ప్రజాశక్తి-పర్చూరు

ఇళ్లు, ఇంటి పరిసరాలలో నిల్వఉన్న నీటిలో పెరిగే దోమల లార్వా నిర్మూలనకు ప్రజలు చర్యలు చేపట్టాలని ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ డి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో దోమల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దోమ కాటు వల్ల డెంగీ, మలేరియా, చికున్ గున్యా, ఫైలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం దోమల వల్ల వ్యాధుల బారిన పడి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది చనిపోతున్నారని తెలిపారు. దోమలను నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొదటిగా దోమలు గుడ్లు పెట్టడానికి అవసరమైన నీటి నిల్వలు కొబ్బరి చిప్పల్లో, టైర్లలో, కుంటల్లో, కూలర్లలో లేకుండా చూసుకోవాలన్నారు. రెండవ దశలో నీటి నిల్వలు తప్పని ప్రదేశాల్లో లార్వాలను అరికట్టే గంబుసియా చేపలు లేదా అజోల్ల గడ్డి లేదా ఆయిల్ బాల్స్‌ను వదలాలన్నారు. మూడవ దశలో దోమలు కుట్టకుండా దోమతెరలు, మస్కిటో రిపెలెంట్స్ - ఒడోమాస్, అల్లౌట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీలాం వెంకట రామకష్ణ, ఎఎన్ఎం విజయలక్ష్మి, సిహెచ్ఒ శతి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మోదేపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధి లోని సింగరకొండపాలెంలో వైద్యాధికారి శ్రీహర్ష ఆధ్వర్యంలో దోమ కాటు వల్ల వచ్చే జ్వరాలు, ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ 1897 ఆగస్టు 20న ఎనాఫెలోస్ అనే జాతికి చెందిన ఆడదోమ ప్యారా సైట్ ద్వారా మలేరియా జ్వరం వస్తుందని సర్ రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త

రేపల్లె ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

హైదరాబాద్ సెంట్రల్ మలేరియా ల్యాబ్‌లో కనుగొన్నట్లు తెలిపారు. దోమల నిర్మూలన ద్వారానే మలేరియా, డెంగీవ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చెన్నయ్య, ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, సూపర్‌వైజర్ సత్తార్, ఎఎన్ఎంలు ఏసమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఆశా

ఇంకొల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వర్కర్ సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఇంకొల్లు పిహెచ్‌సిఒ వద్ద ప్రపంచ దోమల నివారణా దినోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అంజలి భాను ప్రకాష్ మాట్లాడుతూ మొదటిసారిగా మలేరియా దోమ ద్వారా జ్వరాలు వస్తున్నాయని కనుగొన్నట్లు తెలిపారు. దోమలను నివారించటం ద్వారా జ్వరాలను కూడా నివారించవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జైరాంరెడ్డి దుర్గారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె : ప్రజలు ఇంటి వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె. సాంబశివరావు తెలిపారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ మరియు ఆరోగ్య శాఖ అధికారులు ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ... పట్టణంలో దోమల వద్ధి అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రజలు మరింత జాగ్రత్తగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు అప్పుడే సీజనల్ వ్యాధులు భారీన పడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామన్నారు. ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సముద్రాల రమేష్, షేక్ నాతిక్, షేక్ షాహిన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నిజాంపట్నం : చిన్న దోమే కదా, ఇదేం చేస్తుందిలే అని అశ్రద్ధ చేస్తే దోమ కాటు వల్ల ప్రాణాలు పోయే ప్రమాదముందని డాక్టర్ నాగార్జున తెలిపారు. ప్రపంచ నివారణ దోమల దినోత్సవం సందర్భంగా కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ నాగర్జున ప్రజ్ఞ పంచాయతీలోని ప్రజలకు మరియు జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌లో విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. దోమ చూసేందుకు చాలా చిన్నగా కనిపించినప్పటికీ దోమ సష్టించే కల్లోలం చాలా ప్రమాదకరం ఉంటుందన్నారు. 1897 ఆగస్టు 20న ఎనాపీలస్ అనే జాతికి చెందిన ఆడ దోమ ప్యార సైట్ ద్వారా మలేరియా జ్వరం వస్తుందని సర్ రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త హైదరాబాద్ సెంట్రల్ మలేరియా ల్యాబ్ లో కనుగొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగర్జున, హెల్త్ సూపర్ వైజర్ మురళి, కాసులు, పిహెచ్ఎన్ లక్ష్మీ, ఎఎన్ఎం ఫిరోజా, ఆశా

అద్దంకిలో ప్రతిజ్ఞచేస్తున్న విద్యార్థులు, వైద్యసిబ్బంది

పర్చూరులో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

విద్యార్థికి మాత్రలు మింగిస్తున్న వైద్యాధికారులు

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి -బాపట్ల

నులిపురుగులు వల్ల పిల్లలలో ఎదుగుదల లేకపోవడంతో పాటు రక్తహీనత ఏర్పడుతుందని రాష్ట్ర బాల స్వాస్థ కార్యక్రమం ప్రాజెక్టు అధికారి లలిత రాజేశ్వరి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు బుధవారం పంపిణీ చేశారు. నులిపురుగుల దినోత్సవ సందర్భంగా ఈ నెల 12న పంపిణీ జరగని విద్యార్థులకు ఈ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలమూత్ర విసర్జన తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. అపరిశుభ్రమైన చేతులతో ఆహారం తింటే కడుపులో నులిపురుగులు చేరతాయన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఏదైనా తినేటప్పుడు తిన్న తర్వాత తప్పనిసరిగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మౌనిక, హై స్కూల్ హెచ్ఎం రాజశ్రీ, డిప్యూటీ డెమో బి. మరియమ్మ, సిహెచ్ఒ నాగేశ్వరరావు, ఆర్ బి ఎస్‌కెడిసి కోట బాబు, హెచ్‌వి సుధారాణి ,ఎఎన్ఎం రూతు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ విధానాలతో రైతులకు ఇక్కట్లు

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గవని కృష్ణమూర్తి

ప్రజాశక్తి- బాపట్ల

మాట్లాడుతున్న గవిని కృష్ణమూర్తి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో రైతులు నష్టాల బారిన పడాల్సి వస్తుందని బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గవని కృష్ణమూర్తి తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కారణంగా వెదపద్ధతిలో వరి సాగు చేసిన రైతులకు 50శాతం, వరి నాట్లు వేసిన రైతులు 20 శాతం నష్టపోయారన్నారు. రైతులకు నష్టం వాటిల్లితే వెంటనే సర్వేలు నిర్వహించి ప్రభుత్వం ఆర్‌బికె ల ద్వారా రైతులకు వైసిపి ప్రభుత్వం మేలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో నష్టపోయిన రైతుల ముఖం చూసిన వారేలేరన్నారు. రైతులకు అవసరమైన యూరియా,డిఎపి అందు బాటులో లేవన్నారు. కొన్నిచోట్ల తెలుగుదేశం పార్టీకి సంబంధించిన రైతులకు మాత్రమే ఎరువులు విక్రయిస్తామని చెప్పటం బాధాకరమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, యువజనవిభాగం జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు వడ్డిముక్కల డేవిడ్, నాయకులు నర్రావుల వెంకట్రావు, బొలిమేర అనిల్ కుమార్, జయరామిరెడ్డి, మచ్చా శ్రీనివాసరెడ్డి, కటికల యోహోషువా, జాలి రామిరెడ్డి పాల్గొన్నారు.

తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామని చెప్పి..

- యువకుడిపై కత్తితో దాడి
- రూ. 4 లక్షల నగదు లాక్కెళ్లిన వైనం
- లక్ష్మీపురంలో ఘటన

ప్రజాశక్తి వేటపాలెం, చీరాల

తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని నమ్మించి ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసి రూ.4 లక్షల నగదు,సెల్‌ఫోన్ దుండగులు దోచుకెళ్లిన ఘటన వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడి కథనం ప్రకారం... విజయవాడలోని ఫైర్ స్టేషన్ ఎదురుఉన్న చిట్టినగర్‌కు చెందిన షేక్ రెహమాన్ అబ్దుల్ అజీమ్‌కు వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రౌడీ షీటర్ మల్లెల రాజేష్ తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని నమ్మించాడు. అయితే నగదు చేతి ఇవ్వాలని షరతు పెట్టాడు. దీంతో అబ్దుల్ అజీమ్ ఉదయాన్నే రూ.4 లక్షల నగదు తీసుకొని చీరాలకు వచ్చాడు. రాజేష్ మరో ఇద్దరు కలిసి అజీమ్ వద్దకు వచ్చారు. ఎంతకీ బంగారం చూపిం చలేదు. అనుమానంతో అజీమ్ అక్కడ నుంచి వెళ్లిపోవ డానికి ప్రయ త్నించాడు. గమనించిన రాజేష్ తన అనుచరులతో కలిసి కత్తితో దాడి చేశారు. అనంతరం అజీమ్ వద్ద ఉన్న నగదు సెల్‌ఫోన్లను లాక్కొని పరారీ అయ్యాడు. బాధితుడు కేకలు వేయడంతో స్థానికులు అక్కడి వచ్చి చీరాలలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన గురించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ జనార్ధన్‌రావు తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిందితుడు రాజేష్‌తో పాటు పరారైన వారిలో ఓ మహిళ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జనార్ధన్‌రావు తెలిపారు. రౌడీ షీటర్ మల్లెల రాజేష్‌పై బాపట్ల జిల్లాలో 40 కేసులు ఉన్నట్లు సమాచారం.

బాధితుడు అబ్దుల్ అజీమ్

రైతులకు కరదీపికలు అందజేస్తున్న అధికారులు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి- ముండ్లమూరు

పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి వీరగంధం వెంకటశేషమ్మ తెలిపారు. ముండ్లమూరు గ్రామంలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం, ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన -2025 ద్వారా ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగలో మేలైన యాజమాన్య పద్ధతులపై బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఎఒ శేషమ్మ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మొక్కజొన్న, సజ్జ, మిరప పంటలలో విత్తనం విత్తిన దగ్గర నుంచి పంట కోత వరకూ చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఎఒ ఎ. తిరుమలరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, విత్తన సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, పంటల నమోదు, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ గురించి వివరించారు.అనంతరం వివిధ పంటల సాగులో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించి ముద్రించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఎఎ కె. వీరాంజనేయులు, ప్రకతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కలిస్తున్న ఎస్ఐ

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఇంకొల్లు మండలం ఇడుపులపాడు గ్రామంలోని యూపి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈగల్ క్లబ్ మరియు శక్తియాప్ పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ఈగల్ క్లబ్ మరియు శక్తి యాప్‌లపై విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర గురించి వివరించారు మాదకతవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్లు తెలిస్తే సమాచారాన్ని అందించాలన్నారు. బాలికలు శక్తి యాప్ ఉపయోగించి ఆత్మరక్షణ చేసుకోవచ్చని తెలిపారు శక్తి యాప్‌ను అందరూ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు ఏదైనా ప్రమాద సమయంలో ఆ యాప్ ను ఉపయోగించటం ద్వారా శక్తి బందానికి సమాచారం తెలుస్తుందన్నారు.ఈ

రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తం

వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పానెం చిన్న హనిమిరెడ్డి

ప్రజాశక్తి- సంతమాగులూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పాలన అస్తవ్యస్తంగా తయారైందని వైసిపి ద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పానెం చిన్న హనిమిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పుట్టా వారి పాలెం అడ్డ రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ సభను వైసిపి మండల కన్వీనర్ పూట్ల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం ఆర్భాటాలకే పరిమితం అయిందని ఆరోపించారు. గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న పరిస్థితులు కనిపించడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. పథకాల అమలులో అంకెల గారడి గురించి ప్రజలు ఎక్కడ నిలదీస్తారో నని కూటమి నేతలు పల్లెల నుంచి పట్టణాలలో తలదాచుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద ప్రజల అభిమానం చెక్కుచెదరలేదన్నారు. రాబోయే కాలంలో వైసిపి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను వైసీపీ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం క్యూఆర్ కోడ్ ఉన్న కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఈదా శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గోలి రమణబాబు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు తేలకుట్ల మురహరి యాదవ్, దేవరపల్లి లక్ష్మారెడ్డి, నన్నేబోయిన వెంకట సురేంద్ర బాబు, కొల్లి వెంకటరావు, పోపూరి వెంకయ్య, నాలి రామారావు, పానకాలరావు, మహిళా నేత ఇల్లూరి లక్ష్మి శేషు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిన్న హనిమిరెడ్డి

వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వద్ధురాలిని 108 సిబ్బంది మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాలు చెప్పలేని పరిస్థితిలో ఇబ్బంది పడుతున్న వద్ధ మహిళకు వైద్య సిబ్బంది చికిత్స అందించారు. భోజనం కూడా ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్నారు. ఆ వద్ధ మహిళా చికిత్స పొందుతూ బుధవారం మతి చెందడం విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు, పంచాయతీ సిబ్బంది ఎవరూ లేని అనాధగా భావించి అంత్యక్రియలు నిర్వహించారు.

నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రాజీవ్ గాంధీ సద్భావన దినోత్సవం

ప్రజాశక్తి - రేపల్లె

మేరా యువభారత్ గుంటూరు ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ సద్భావన దినోత్సవం అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ రేపల్లె ఆధ్వర్యంలో విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సాజిద్ పాషా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రభుత్వం అప్పట్లో ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించినట్లు తెలిపారు. కంప్యూటర్లు, టెలి కమ్యూనికేషన్లు వంటి రంగాలలో అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. సెక్రెటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత రాజీవ్ గాంధీకే చెందుతుంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రిజ్వానా సుల్తానా, అనిల్ కుమార్, శశి కుమార్, రవి మాస్టర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి -వేమూరు

ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లో వెదపెట్టిన వరి పంట నీట మునిగిందని, నీటిని బయటకు పంపి తగిన మోతాదులో ఎరువులు వినియోగించి పంటను కాపాడుకోవాలని బాపట్ల వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త మధువాణి తెలిపారు. మండల పరిధిలోని పెరవలి, పెరవలి పలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధువాణి మాట్లాడుతూ నీరు బయటకు తీసిన పైరు లో 20 కిలోల యూరియా, 10 కేజీల పొటాషు వినియోగించు కోవాలన్నారు. రేపల్లె ఏడిఏ లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా రైతులు తగిన రీతిలో ఎరువులు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పునీటి పరిశోధన స్థానం అధికారి బాల మురళీధర్, ఏరువాక కేంద్రం అధికారి వి. వాసుదేవరావు,ఎఒ ప్రేమ సాగర్, విఎఎలు, తదితరులు పాల్గొన్నారు .

అద్దంకి : మల్లె తోటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యాన అధికారిణి ఎస్. దీప్తి తెలిపారు. మండల పరిధిలోని ధేనువకొండ, గోపాలపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. తొలుత మల్లెతోటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ మల్లె తోటలలో మొగ్గ తొలుచు పురుగు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకష్ణ మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. మొవ్వులో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 4 కేజీలు పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పథ్వీసాయి, శివాని ,యర్రా రాఘవయ్య,యర్రా చలపతి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

అమృతలూరు : మండల పరిధిలోని కోరుతాడిపర్రు, మోపరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ రైతులకు పలు సూచనలు అందించారు. వరి పైరులో నత్రజని (యూరియా)ని ఒకటిన్నర బస్తా మూడుసార్లుగా వేసుకోవాలన్నారు. ఈ కారక్రమంలోఅధికారులు, రైతులు పాల్గొన్నారు.

కారంచేడు : పంటల సాగులో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్దతులు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త కామాక్షి తెలిపారు. మండల కేంద్రమైన కారంచేడులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త కామాక్షి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటల్లోని సస్యరక్షణ చర్యలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యత గురించి వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రవీణ వివరించారు. ఈ కార్యక్రమంలో కారంచేడు వ్యవసాయ అధికారి ఎం. నాగరాజు, ఏటీఎం హారిక, విఎఎలు, రైతులు తదిరులు పాల్గొన్నారు.

సూర్యలంకలో బీచ్ ఫెస్టివల్

- సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో సాంస్కృతిక, క్రీడా, వినోద కార్యక్రమాలు
- సెప్టెంబర్ 27న సీఎం చంద్రబాబునాయుడు రాక

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌కు వేదిక కానుంది. ఈ ఏర్పాట్లపై బుధవారం కలెక్టర్ జె.వెంకట మురళి సమీక్ష నిర్వహించారు. పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఈ వేడుకలు ఉండాలని కలెక్టర్ సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూర్యలంక బీచ్‌కు రానున్నారు. అదే రోజు రూ.97 కోట్లతో చేపట్టనున్న సూర్యలంక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సూర్యలంక జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటంలో నిలిచిపోతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో టూరిజం ఆర్‌డీ లక్ష్మీప్రసన్న, ఇన్‌ఛార్జ్ జెసి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపివో ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, ఏవో మల్లికార్జున, కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడదాం..

ఇన్‌ఛార్జి జేసీ గంగాధర్‌గౌడ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, నివారణ చర్యలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ కోరారు. జిల్లా స్థాయి మత్తు పదార్థాల సమన్వయ కమిటీ సమావేశం బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల ముప్పు నుంచి యువతను రక్షించడం అందరి ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. ప్రతి శాఖ ఒకే దిశలో కషి చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. పోలీసు, ఎక్సైజ్ శాఖలతో పాటు హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్, సోషల్ వెల్ఫేర్ వంటి విభాగాలు కూడా చురుకుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు ఇంటెలిజెన్స్ బ్యూరో అదనపు ఎస్పీ బి.ఫణిరాజు శర్మ, బాపట్ల, చీరాల,రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, ఎవో మల్లికార్జునరావు, క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఇతర అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు చర్యలు

జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పాడి రైతులకు హామీ ఇచ్చారు. స్థానిక జెసి ఛాంబర్‌లో ఒంగోలు డెయిరీ పునరుద్ధరణపై ఆయన ప్రకాశం జిల్లా పాడి రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాడి రైతులు, గతంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల అధ్యక్షులుగా పనిచేసిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులు ఒంగోలు డెయిరీ పునరుద్ధరణ ఆవశ్యకతను జెసికి వివరించారు. ఒంగోలు డెయిరీకి 78.1 ఎకరాల భూమి ఉందని, ప్రస్తుతం బకాయిలు రూ.43 కోట్లు ఉన్నాయన్నారు. 2021 జనవరి 31 నుంచి డెయిరీ మూతపడటంతో పరికరాలు, మిషనరీ చెడిపోయాయన్నారు. కనిగిరి (3.8 ఎకరాలు), కంభం (5.34 ఎకరాలు), యర్రగొండపాలెం (4.7 ఎకరాలు), కొండమంజులూరు (12.07 ఎకరాలు), దర్శి (4 ఎకరాలు) ప్రాంతాల్లోని పాల శీతలీకరణ కేంద్రాల భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పాడి రైతులు జెసికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లాలో పాదయాత్రలో ఒంగోలు డెయిరీ వద్ద ఆగినప్పుడు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒంగోలు డెయిరీని ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. డెయిరీ ఆస్తుల రక్షణకు ఫెన్సింగ్ లేదా ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. స్పందించిన జెసి మాట్లాడుతూ అన్ని రకాల ప్రయత్నాలు చేసి ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.రవి, ఏపీ డెయిరీ మేనేజర్, ఒంగోలు డెయిరీ సిఈఓ రాజమోహన్, పాడి రైతులు మద్దినేని హరిబాబు, అబ్బూరి శ్రీనివాసరావు, బాచిన నాగేశ్వరరావు, కాట్రగడ్డ వెంకట కృష్ణయ్య, నాగినేని అవినీంద్ర ప్రసాద్, చుండూరు నాగేశ్వరరావు, చెరుకూరి బోసు, అడాకా స్వాములు, మొవ్వ మధు, ఇతర పాడి రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

సాహితీ సుమం..పుస్తక మహోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు పుస్తక మహోత్సవం ఆరో రోజైన బుధవారం నాడు పుస్తక ప్రియుల సందడితో కొనసాగింది. మధ్యాహ్నం నిర్వహించిన కథల పోటీ విద్యార్థుల సజనాత్మకతను వెలికితీసింది. సాయంత్రం జరిగిన చలం విప్లవాత్మక రచన 'స్త్రీ' శతజయంతి వేడుకలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పలువురు సాహితీ వేత్తలు చలం సాహిత్యంపై చేసిన ఉపన్యాసాలు పుస్తక ప్రియులను ఆలోచింపజేసాయి.

కథల పోటీ...

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన కథల పోటీలో దాదాపు 80 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వాక్చాతుర్యంతో ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీ ఫలితాలు గురువారం ప్రకటించనుండగా, విజేతలకు బహుమతులు ఆగస్టు 24 న ముగింపు రోజు ప్రదానం చేయనున్నారు.

ఆలోచింపజేసిన 'స్త్రీ' శతజయంతి సభ

సాయంత్రం 6 గంటలకు విప్లవ రచయిత చలం రాసిన 'స్త్రీ' పుస్తక శతజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సభకు ప్రముఖ రచయిత్రి, ప్రభవ వ్యవస్థాపకురాలు చంద్రలత అధ్యక్షత వహించారు. వల్లూరు ప్రసాద్, నరసం అధ్యక్షురాలు తేళ్ల అరుణ, కాట్రగడ్డ దయానంద్ చలం రచనల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. జన విజ్ఞాన వేదికకు చెందిన వెంకటేష్, ఒక దళారీ పశ్చాత్తాపం (ఎకనామిక్ హిట్ మ్యాన్) పుస్తకం తనపై చూపిన ప్రభావాన్ని ఈ సందర్భంగా వివరించారు. సభను వల్లూరు శివప్రసాద్ సమర్థవంతంగా నిర్వహించారు.

బుక్ హుండీ ఏర్పాటు..

ప్రకాశం జిల్లా గ్రంధాలయ శాఖ బుక్ ఫెస్టివల్ ప్రాంగణంలో పుస్తక హుండీని ఏర్పాటు చేశారు. పుస్తకాలు కొనుగోలు చేసి లైబ్రరీకి ఇవ్వదలచినవారు పుస్తక హుండీలో వేయవచ్చని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

చలం సాహిత్య సభలో మాట్లాడుతున్న వక్తలు